సాక్షి
తెలుగు దినపత్రిక

**Saturday, September 18th, 2010**

# జైన్ కళాశాలకు ఎన్ఏబీఈటీ అవార్డు ప్రదానం

బెంగళూరు, న్యూస్‌లైన్:

తరగతుల నిర్వహణలో మంచిపనితీరు కనబరిచిన జైన్ కళాశాల ఎన్ఏబీఈటీ (నేషనల్ అక్రిడియేషన్ బోర్డ్ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్) అవార్డుకు ఎంపికైంది. ఈమేరకు జైన్ హెరిటేజ్ స్కూల్ క్యాంపస్‌లో సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఆర్. చెన్‌రాజ్ జైన్‌కు ఎన్ఏబీఈటీ అక్రిడేషన్ ప్రమాణ పత్రంతో పాటు అవార్డును ప్రదానం చేశారు. కళాశాల వాతావరణం, విద్యా ప్రమాణాలు తదితర అంశాలను ప్రామాణికంగా తీసుకొని అవార్డు అందజేశారు. కార్యక్రమంలో జైన్ కళాశాల రిటైర్డ్ సీఈఓ కేఎల్ గణేష్ శర్మ, జైన్ యూనివర్శిటీ జైన్ ఛాన్స్‌లర్ డాక్టర్ ఎన్. సుందరరాజన్ తదితరులు పాల్గొన్నారు.




**అవార్డును అందుకుంటున్న చెన్‌రాజ్ జైన్**